మనం
నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం | 18 | మార్చి | 2023 | పేజీలు :5

మున్సిపల్ ఫోరం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రజిని

తిరుమలగిరి,

మార్చి 17 (మనం న్యూస్):

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చైర్ పర్సన్ ఫోరం ఉపాధ్యక్షులుగా తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ పోతురాజు రజిని శుక్రవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్‌కు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే భగత్

హాలియా, మార్చి 17 (మనం న్యూస్) :
హాలియా పట్టణంలోని 3 వ వార్డులో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ పరిశీలించడం జరిగింది.కంటి వెలుగు కార్యక్రమంలో ఏ విధంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు, నిర్వహించిన వారికి చికిత్సలు ఏ విధంగా అందుతున్నాయి, ఆపరేషన్లు అవసరమైన వారు ఎంతమంది ఉన్నారో డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు, అవసరమైనవారికి కంటి అద్దాలు పంపిణీ ఎలా జరుగుతుందో, కంటిచూపును యంత్రాల ద్వారా ఎలా నిర్ధారిస్తున్నారు ఆయా విషయాలపై ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ గారు కంటి వెలుగు శిబిరం నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి పేదవారికి స్పష్టమైన కంటిచూపు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రంలో కంటి వెలుగు శిబిరాన్ని చేపట్టిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ గారిని అన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇలాంటి మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలంటే కెసిఆర్ గారి లాంటి నాయకునికి మీరందరూ దీవిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, కౌన్సిలర్ అన్నేపాక శ్రీనివాస్,పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు ,వార్డు అధ్యక్షుడు రావులపాటి ఎల్లయ్య, కో ఆప్షన్ నెంబర్ చాపల సైదులు, యూత్ అధ్యక్షులు సైదా చారి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బుర్రి మొగులయ్య, యూత్ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్,వార్డు ప్రధాన కార్యదర్శి గంజి సాంబయ్య, మద్దిమడుగు కిషోర్, మోటమర్రి సురేందర్,అఖిల్, కోరేపాక మారయ్య, దుబ్బ డేవిడ్ రాజు, వాహిదుల్ల ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఆదేశాలతో తనిఖీ చేసిన అధికారులు

సూర్యాపేట, మార్చి 17
(మనం ప్రతినిధి):
గురువారం చివ్వెంల మండలంలోని మహాత్మ జ్యోతిరావ్‌పూలే వసతి గృహంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు స్నానం చేస్తుండగా ఒక్కసారిగా సంపుకూలీ విద్యార్థులపై పడటంతో ఒకరు మృతి చెందిన సంఘటనతో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని 30 మంది అధికారులు శుక్రవారం సూర్యాపేట నియోజకవర్గంలోని 23 మండాలలోని అభివృద్ధి సంక్షేమ పథకాల పనితీరును, పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహాలను, పాఠశాలలు, ప్రభుత్వ కార్యలయాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. జిల్లా అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ చివ్వెంల మడలంలోని మోదీన్‌పురం గ్రామ`పంచాయితీ కార్యలయాన్ని, రికార్డులను తనిఖీ చేశారు. అధనపు కలెక్టర్ ఎస్ మోహన్‌రావు పెన్‌పహడ్ మండలంలోని సింగరెడ్డిపాలెం మండల పరిషత్ పాఠశాల, అంగన్‌వాడి సెంటర్, ఇమాంపెటలోని కంటివెలుగు కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి, రికార్డులను పరిశీలించారు. పిడి కిరణ్ కూమార్ తిమ్మాపురం నర్సరీ, సూర్యాపేట ఆర్డీఓ రాజేంద్రకూమార్ బాలెంల పాఠశాలను, హుజుర్‌నగర్ ఆర్డీఓ గరిడేపల్లిలోని గ్రామ పంచాయితిని, ఎస్సీ కార్పోరేషన్ శిరీష వెలుగు పల్లి, జడ్పీసిఈఓ సురేష్ తిరుమలగిరి మండలంలోని వెలిచాల గ్రామం జిపి బిల్డింగ్, పాఠశాలను పరిశీలించారు. సిపిఓ వెంకటేశ్వర్లు గోపాలపురం, డిపిఓ మద్దిరాల, డిఎంహెచ్ఓ కోటాచలం కందిబండ గ్రామాలలోని అంగన్‌వాడి కేంద్రాలను పరిశీలించారు.

తెలంగాణ సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శం

– కంటివెలుగు కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి
– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

గరిడేపల్లి,మార్చి17(మనంన్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా ఉన్నాయని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు –2వ విడత కార్యక్రమాన్ని గరిడేపల్లి మండలం కుతూబ్‌షాపురం గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాయని కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 8సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల నుండి వద్దుల వరకు ఎటువంటి దృష్టిలోపం ఉన్న ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు శస్త్రచికిత్స, కళ్ళా అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామపంచాయితీల్లో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కంటివెలుగు శిభిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమగు వారికి శస్త్రచికిత్సలు, కళ్ళఅద్దాలు ఉచితంగా అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కృష్ణనాయక్, సర్పంచ్ వీరమ్మ భాస్కర్, ఎంపీడీవో వనజ, నాయకులు పార్థసారధి, ప్రజాప్రతినిధులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. తెలంగాణ సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శం .

వైభవంగా స్వామివారికి చక్రస్నాన మహోత్సవం

మేళ్ళచెర్వు,మార్చి17
(మనంన్యూస్):
మండల కేంద్రంలోని మైహోం సిమెంట్ పరిశ్రమ శ్రీ నగర్ కాలనీలో కొలువై ఉన్న శ్రీదేవిభూమి సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి 25వ వార్షిక కల్యాణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్‌స్వామి వారి మంగళ శాసనములతో అహోబిల చిన్న జీయర్‌స్వామి, దయానందస్వామి సమక్షంలో ఉత్సవమూర్తులకు రథోత్సవం, మహపూర్ణాహుతి, చక్రస్నానం, పుష్పయాగం, పూజకార్యక్రాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఇట్టి పూజ కార్యక్రమంలో మైహోం పరిశ్రమ చైర్మన్ డా. జూపల్లి రామేశ్వర్‌రావు కుమారి దంపతులు, వైస్ చైర్మన్ వినోద్‌రావ్‌భార్గవి దంపతులు, మాజీ మంత్రి జూపల్లి కృష్ణరావు, ఏపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ రంజిత్‌రావు, మునగాల రామోహన్‌రావు, అరుణ, డైరెక్టర్స్ విఎస్. నారంగ్, చంద్రశేఖర్‌పాండే, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, పరిశ్రమ యూనిట్ హెచ్ శ్రీనివాస్‌రావు దంపతులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మనం

నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

అనంతగిరి, మార్చి 17 (మనం న్యూస్) : మండలంలోని వెంకట్రాంపురం గ్రామంలో 20 లక్షల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవనానికి నిర్మాణం చేసేందుకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని శంకుస్థాపన చేశారు అనంతరం 10 లక్షలతో వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. అదేవిధంగా గ్రామానికి సంబంధించిన వివిధ అనారోగ్య కారణాలతో కార్పొరేట్ స్థాయి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఏడు మందికి 5 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతే రోడ్లకు మహర్దశ వచ్చిందని ఆయన బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రతి పల్లెపల్లెకు రోడ్లు రావడమే కాకుండా ప్రతి గ్రామంలోనూ అంతర్గత రోడ్లు కూడా వచ్చాయని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ తెచ్చిన సీఎం కెసిఆర్ చొరవ తీసుకుని చేస్తున్న అభివృద్ధిగా ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పేర్కొన్నారు.కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందని ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల చేతుల్లో నిరాదరణకు నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు బిఆర్ఎస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. ఒక్కో గ్రామానికి కోట్లాది రూపాయలు ఇవ్వాల



మంజూరవుతున్నాయని ఆయన అన్నారు.అన్ని రకాల పథకాలు కలుపుకుంటే, ఒక్కో గ్రామానికి కోట్ల రూపాయలు వస్తున్నాయని ఎమ్మెల్యే వివరించారు. ఇంత అభివృద్ధి గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. రైతాంగం కోసం సీఎం కెసిఆర్ ప్రాజెక్టులు కట్టి సాగు తాగునీరు ఇచ్చి 24 గంటల కోతలు లేని కరెంటు ఇచ్చి పంటల పెట్టుబడులు ఇచ్చి రైతులకు బీమా చేసి రుణాలు మాఫీ చేసింది అని ఆయన గుర్తు చేశారు. ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం ద్వారా అభివృద్ధికి బాటలు వేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు సర్పంచ్ల పోరం అధ్యక్షులు శ్రీనివాసరావు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమేష్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,ప్రసాద్ రెడ్డి శ్రవణ్ గ్రామ సర్పంచ్ రాణి జాన్ గ్రామ శాఖ అధ్యక్షుడు రెవెళ్ల కృష్ణ,మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, వైస్ సర్పంచి శీలం రమ్య సంబంధిత అధికారులు పాలకవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గట్టు లక్ష్మీ మైసమ్మ మాత ఉత్సవాలను విజయవంతం చేయాలి: ఆలయ పూజారి చంద్రశేఖర్

చింతపల్లి మార్చి 17(మనం న్యూస్): చింతపల్లి మండలంలోని సాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారి సమీపంలో కొలువుదీరిన గట్టు మైసమ్మ మాతా ఉత్సవాలు నేటి నుంచి 19 వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు స్వర్గీయ గండికోట మల్లయ్య కుమారుడు(ప్రస్తుతం పూజరి) గండికోట చంద్రశేఖర్ శుక్రవా రం తెలిపారు. ఈ మేరకు ఆలయ ప్రాంగణంలో అమ్మవారికీ అభిషేకం చేసి నూతన పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

శివ పంచాయతన మహా ప్రతిష్ట మహోత్సవం

నాగార్జునసాగర్, మార్చి 17 (మనం న్యూస్) :

నాగార్జునసాగర్ శ్రీ రమా సత్యనారాయణ స్వామి హిల్ కాలనీ ఆలయ ప్రాంగణంలో 18వ తేదీ ఉదయం 10.18 నిమిషాలకు శివ పంచాయతన మహా ప్రతిష్ట మహోత్సవం ఏర్పాటు చేయుచున్నారు అటువంటి కార్యక్రమానికి వస్తు రూపేనా లేక ధన రూపేనా సహాయ సహకారాలు అందించవచ్చు అని కార్యక్రమ ఆలయ ధర్మకర్తలు కోరినారు

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

– నిరుద్యోగుల పక్షాన పోరాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్ట్ అప్రజాస్వామీకం – పిల్లుట్ల శ్రీనివాస్

కోదాడ, మార్చి 17 (మనం న్యూస్) : బహుజన ఉద్యమాన్ని అక్రమ అరెస్టులతో ఆపలేరని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు.పేపర్ లీకేజీ తో అన్యానికి గురి అయిన నిరుద్యోగుల పక్షాన పోరాడుతున్న బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అక్రమ అరెస్టుకు నిరసన వ్యక్తం చేస్తూ కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ ఎదురుగా ఆయన నిరసన ప్రదర్శన నిర్వహించి మాట్లాడారు.పేపర్ లీకేజీలో ప్రభుత్వ హస్తము ఉందని ఆరోపించారు.పేపర్ లీకేజీ స్కామ్ పై ప్రశ్నిస్తున్న డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.బహుజన ఉద్యమాన్ని అనగదొక్కాలని చూస్తే అది మరింత రెట్టింపు అవుతుందని హెచ్చరించారు.స్కాం కు కారణమైన వ్యక్తులను జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హౌస్ అరెస్టు నుండి విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బహుజన సమాజ్ పార్టీ ఉద్యమాలు ఉధృతం అవుతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంకుషత్వ పాలనను గద్దె దింపాలని బహుజనులకు

పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కందుకూరి ఉపేందర్,జిల్లా ఉపాధ్యక్షులు పిడమర్తి దశరథ,జిల్లా కార్యదర్శి సాలె రామారావు,నియోజకవర్గ ఉపాధ్యక్షులు చింతల రమేష్,ప్రధాన కార్యదర్శి కంభంపాటి శ్రావణ్ కుమార్, నియోజకవర్గ మహిళా కన్వీనర్లు అంథోటి జ్యోతి,వెంపటి నాగమణి,నాగమల్ల జ్యోతి,కలకొండ భరత్,మండల నాయకులు నేలమర్రి శ్యామ్,గొర్రె మంజుల,బోడా రమేష్, పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో అక్షరభ్యాసం, అన్నప్రాశన

చింతపల్లి మార్చి 16(మనం న్యూస్): చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(వమాల్) అంగన్వాడీ 1,2 గొడుకొండ్ల 1 కేంద్రాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాశన-అక్షరభ్యాసం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జ్ఞానేశ్వరి హాజరై వమాట్లాడుతూ....విద్యార్థులకు పౌష్టికాహారం సక్రమంగా అందించి వారికీ అటపాటలతో పాటు బొమ్మలతో విద్యాబోధన చెప్పాలని టీచర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బాదేపల్లి స్వప్న, పారిజాత, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి: ఎస్సై బాలకృష్ణ

చింతపల్లి మార్చి 17
(మనం న్యూస్):

శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తామని చింతపల్లి ఎస్సై సీహెచ్.బాలకృష్ణ అన్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకర్లతో ఆయన ముఖాముఖీ నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమవ్యాపారాలు, చట్టపరమైన చర్యలకు పాల్పడితే తమకు వెంటనే సమచారం అందించాలని ఆయన సూచించారు .మండలంలో ఎలాంటీ అవంఛానీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రజలందరూ పోలీసులకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తే తగిన న్యాయం పొందే అవకాశం ఉంటుందన్నారు.ఈ సమావేశంలో హెడ్‌కానిస్టేబుల్ నరసింహా, ముత్తిలింగం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాండరయ్య స్వగృహంలో ఘనంగా గణపతి హోమం

చింతపల్లి మార్చి 17
(మనం న్యూస్):

చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్) పట్టణానికి చెందిన ప్రముఖవ్యాపారి బండారు పాండరయ్య, ధర్మపత్నీ భాగ్యమ్మ నూతన స్వగృహంలో శుక్రవారం ఘనంగా గణపతి హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా నివాసంలో గణపతి పూజ, స్వస్తీపుణ్యావాచనం, వాస్తుపురుషపూజ, వాస్తులగ్నం భక్తి శ్రద్ధలతో గణపతి హోమం చేశారు. విచ్చేసిన బంధువులకు అన్నప్రసాద వితరణ జరిపించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వైద్యుల ప్రవీణ్ కుమార్ శర్మ, కుమార్లు బండారు శివప్రసాద్, లక్ష్మీ, రాజేష్ ధనలక్ష్మీ, శ్రవణ్ కుమార్ రమ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

REDMI NOTE 8 PRO
AI QUAD CAMERA

పాపయ్యకు నివాళులర్పించిన బీఎస్పీ ఇంఛార్జి ప్రియదర్శిని మేడి

చిట్యాల, మార్చ్ 17
(మనం న్యూస్):

నార్కట్ పల్లి మండలం చౌడంపల్లి గ్రామానికి చెందిన బిఎస్పి మండల అధ్యక్షులు చెరుకుపల్లి శాంతి కుమార్ తండ్రి చెరుకుపల్లి పాపయ్య నిన్న అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గం ఇంచార్జి ప్రియదర్శిని మేడి బౌతికయానికి పూలవమాల వేసి నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మర్రి శోభ, మీనయ్య, బిఎస్పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతలేని ట్యాంక్ బండ్

సూర్యాపేట టౌన్ మార్చి 17 (మనం న్యూస్): గత ఎనిమిదెళ్లుగా సద్దల చెరువు సుందరీకరణ పేరుతో కోట్ల రూపాయలు కేటాయించామని, సూర్యాపేట పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న అధికార పార్టీ నాయకులు నాణ్యత ప్రమాణాలు మరిచి, కమీషన్ల మీదే దృష్టి పెట్టడంలో ముంద ంజలో ఉన్నారని తెలంగాణ జన సమితి రాష్ట్ర సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ విమర్శించారు. శుక్రవారం ఆ పార్టీ నాయకులతో కలిసి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చేసే అభివృద్ధి పనులలో దృష్టి పెడితే బాగుండేందని, అందుకు నిదర్శనం ఒకవైపు నిర్మాణ పనులు కొనసాగుతుండగానే రేయిలింగ్ కుంగి పోతుండమేనని, అదేవిధంగా చెట్లు నాటకముందే కట్టకు అమర్చిన సిమెంట్ బిళ్లలు పగిలిపోయి కింద పడుతున్నాయన్నారు. నియోజకవర్గంలో ప్రతి అభివృద్ధి పనులలో అవినీతితో కూరుకు పోతుందన్నారు. మినిట్యాంక్ బండ్ కాంట్రక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గట్ల రమాశంకర్, మాంద్ర మల్లయ్య, బంధన్ నాయక్, శంకర్, సతీష్, నక్కసాయి తదితరులు పాల్గోన్నారు.

ఈనెల 19న కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని జయప్రదం చేయండి

జాజిరెడ్డిగూడెం, మార్చి17(మనం న్యూస్): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మాజీ శాసనసభ్యురాలు రాష్ట్రపతి అవార్డు గ్రహీత మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభ ఈనెల 19న ఉదయం 11గంటలకు సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని రాయినిగూడెంలో జరుగుతుందని ఈవర్ధంతి సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కొలిశెట్టి యాదగిరిరావు కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడిత ప్రజల పక్షాన జీవితాంతం పోరాడి ఎర్రజెండాకు వెన్న తెచ్చిన కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అగ్రభాగంలో ఉన్నారని పేర్కొన్నారు. వర్ధంతి సభకు ప్రజలు ప్రజాతంత్రవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, మేడబోయిన సైదులు, మేడబోయిన లింగయ్య, ఉడుగు సైదులు, వర్రె సాయమ్మ, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

అట్టడుగున పడిన ప్రాచిన కళలు సాహిత్యంను ప్రతి ఒక్కరు కాపాడాలి



జాజిరెడ్డిగూడెం, మార్చి17(మనం న్యూస్):

అట్టడుగున పడిన ప్రాచిన కళలు సాహిత్యం ప్రజలకు ముడిపడి ఉన్న వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందని మట్టి మనుషుల వ్యవస్థాపకులు వెనేపల్లి పాండురంగారావు అన్నారు. ప్రసిద్ధి చెందిన నాగార్జునసాగర్‌లో ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు సారధ్యంలో ఏర్పాటు చేస్తున్న ఎకో ముజీయంకి జాజిరెడ్డిగూడెంలో అనిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఉపయోగించిన అతి పూరతన కచ్చురా(బండి) తన మనువడు అయినా ప్రొఫెసర్ అనిరెడ్డి మల్లారెడ్డి అనుమతితో తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో దిశ గ్రామీణాభివృద్ధి సేవ సంస్థ ఛైర్మన్ డాక్టర్ గొల్లబోయిన అంబేద్కర్, విశ్రాంతి ఉపాధ్యాయులు అక్కుల్, నర్సయ్య, పిచ్చయ్య, దాసరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కబడ్డి పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేత

జాజిరెడ్డిగూడెం,
మార్చి17
(మనం న్యూస్):

జాజిరెడ్డిగూడెం మండలం రావెన్నగూడెంలో హర్షవర్దన్‌రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్బంగా జరుగుతున్న ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలో గెలుపొందిన వారికి శుక్రవారం బహుమతులను ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి శాలిగౌరారం రూ. 25000/-, ద్వితీయ బహుమతి మోత్కూర్ రూ. 15000/- మరియు షీల్డ్‌లను అందజేశారు. ఈకార్యక్రమంలో క్రీడలు నిర్వహకుడు కేతిరెడ్డి శివారెడ్డి, గ్రామస్థులు సైదులు, సూర్యవర్ధన్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి, నరేష్, గణేష్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

కీ॥శే॥ అనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి గారి
జ్ఞాపకార్థం

అధికార పార్టీ పాలనపై ప్రజలలో వ్యతిరేకత

సూర్యాపేట టౌన్ మార్చి 17 (మనం న్యూస్): 9 ఏండ్ల ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని బిజేపి శ్రేణులు అన్నారు. శుక్రవారం మహబుబ్‌నగర్, రంగారెడ్డి, ఉమ్మడి హైదారాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజేపి బలపరిచిన అభ్యర్థి ఎవిఎన్ రెడ్డి విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు భారీ ర్యాలీ తీసి, బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉన్నత విద్యావంతులు, మేధావులు మార్పు కొరుకుంటున్నట్లు స్పష్టమైందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్నాటి కిషన్, ఎండి అబిద్, సలిగంటి వీరేంద్ర, కట్కూరి కార్తిక్, పల్స మల్సూర్, సుసిందర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, పోకల రాములు, వల్దాస్ దేవేందర్, మీర్ అక్బర్, సైదులు తదితరులు పాల్గోన్నారు.

ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తే సహించేదిలేదు

తుంగతుర్తి మార్చి 17 (మనం న్యూస్) : తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, పేదల పెన్నిది స్నేహశీలి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్‌పై విమర్శలు చేసి, తప్పుడు ప్రచారం చేస్తే సహించబోమని మండల బిఆర్ఎస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు తునికి లక్ష్మీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో మహిళల అభ్యున్నతికి కొరకు రూ. 38 కోట్ల నిధులు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యేకు దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో మూడవసారి కూడా ఎమ్మెల్యేగా తానే గెలిపించుకుంటామన్నారు.

ఆత్యాచారం కేసులో యువకుడికి 20 ఏండ్ల జైలు శిక్ష

సూర్యాపేట మార్చి 17 (మనం ప్రతినిధి) : చివ్వెంల మండల పరిధిలో కుడకుడ గ్రామానికి చెందిన సట్టు రాజు(20) 2020 అక్టోబర్ 7వ తేదిన మైనర్ బాలికపై ఆత్యాచారం చేసిన సంఘటనలో బాధితురాలి తల్లిదండ్రుల ఇచ్చిన పిర్యాధుతో కేసు నమోదు చేశారు. ఘటనకు సంబంధించి, బాధితులను విచారించిన ఒకటవ అధనపు సెషన్స్ జిల్లా కోర్టు నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 2వేల జరిమాన విధించినట్లు ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గోడకూలి మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి

సూర్యాపేట టౌన్ మార్చి 17 (మనం న్యూస్): గురువారం చివ్వెంల మండల మహాత్మ జ్యోతిబాపూలే వసతిగృహంలో గోడ కూలి మృతి చెందిన 5వ తరగతి చదువుతున్న పవన్ కుటుంబానికి ప్రభుత్వం రూ. 10 లక్షల ఎక్స్ గ్రేషియ ప్రకటించాలని, అంతేకాకుండా మృతి చెందిన విద్యార్థి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ దుర్ఘటనలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ఇలాంటి సంఘటనలు భవిష్యత్‌లో పునరావృత్తం కాకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.

మర్రికుంట తండాలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

తిరుమలగిరి, మార్చి17(మనం న్యూస్): మండలంలోని వరికుంట తండాలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీటీసీ దూపటి అంజలి, సర్పంచ్ దారవత్ దేవనాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మాకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు అందత్వ నివారణ కోసం వైద్య, ఆరోగ్యశాఖ నిర్వహిస్తుందని చెప్పారు. ప్రజలు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, క్యాంప్ డాక్టర్ సమతరాణి, సూపర్‌వైజర్ రామచంద్ర, స్వరూపకుమారి, లలిత, పంచాయతీ కార్యదర్శి ఇర్ఫాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోతు యాకూబ్‌నాయక్, సరిత, వెంకటమ్మ, రజిత, ఏల్లేష్, ఆశకార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ప్రజలు పాల్గొన్నారు.

అల్వాలపురం గ్రామ పంచాయతీ భవనాన్ని శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ, మార్చి 17 (మనం న్యూస్) : ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాల అభివృద్ధికి మహార్దశ పట్టిందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం కోదాడ మండలం అల్వాలపురం గ్రామంలో రూ.20లక్షలతో వ్యయంతో నిర్మిస్తున్నటువంటి గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన తెలిపారు.గ్రామాలను అని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. 500 జనాభా కలిగిన ప్రతి గ్రామాన్ని గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని ఆయన గుర్తు చేశారు.పేద జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్ ది అని ఆయన అన్నారు. నేరుగా గ్రామ పంచాయతీలకే నిధులు కేటాయించి సర్పంచులే అభివృద్ధి చేసుకునే అవకాశం కల్పించింది తెలంగాణ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవిత రాధారెడ్డి,జడ్పిటిసి మండలపు కృష్ణకుమారి శేషు,వైస్ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య,సర్పంచి శోభ రాణి,ఉప సర్పంచ్ ఆదినారాయణ,గ్రామ శాఖ అధ్యక్షులు అప్పారావు,నాయకులు జగ్గయ్య,శ్రీకాంత్,రాఘవులు,వీరేందర్,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకాపర్తిలో ఆయుస్మాన్ భారత్ ఈ కేవైసి

చిట్యాల, మార్చ్ 17 (మనం న్యూస్): చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో 77 వ బూత్ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ఆయుస్మాన్ భారత్ ఈ కేవైసి కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు శేపురి రవీందర్ సహకారంతో 77వ బూత్ అధ్యక్షులు తెలుసూరి నర్సింహ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల వరకు ప్రభుత్వ మరియు ప్రవేట్ ఆసుపత్రిలో ఉచితంగా చికిత్స అందించాలనే ఉద్దేశ్యంతో ఆయుష్మాన్ భారత్ కార్డులను లబ్దిదారులకు అందించనున్నారని వారు తెలిపారు. ఈనెల 31 వరకు గ్రామంలో బీజేపీ ఆద్వర్యంలో ఉచితంగా చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మోర దనుంజయ్య ,సీనియర్ నాయకులు పోట్లపల్లి సుభాష్ గౌడ్ , మైల సత్తయ్య , గుండెబోయిన నర్సింహ , మోర నరేష్ , కాటం సందీప్, హరీష్ , మహేష్ , లింగస్వామి మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎంఎల్సీ ఎన్నికల్లో ఏవిఎన్.రెడ్డి గెలుపు పట్ల బీజేపీ హర్షం

భారతీయ జనతా పార్టీ
పొంచర్ల నియోజకవర్గం

హుజూర్‌నగర్,మార్చి17(మనంన్యూస్): హైదారాబాద్-రంగారెడ్డి- మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్సీ ఎన్నికల్లో బీజేపీ బల పరిచిన అభ్యర్థి ఏవిఎన్‌రెడ్డి విజయం సాధించడం పట్ల పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ముసుకుల చంద్రారెడ్డి, ఎల్లయ్య, సతీష్, రామరాజు, సోమయ్య, వెంకటేశ్వర్లు, శంభిరెడ్డి, శ్రీనాథ్, వీరబాబు, వెంకటేశ్వర్లు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తుల ఇంటి వద్దకే భద్రాద్రి తలంబ్రాలు

జాజిరెడ్డిగూడెం, మార్చి17(మనం న్యూస్): శ్రీరామనవమి పురస్కారించుకొని భద్రాద్రి శ్రీసీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్బంగా భక్తుల సౌకర్యార్థం తపాల శాఖ ద్వారా తలంబ్రాలు నేరుగా ఇంటి వద్దనే అందిస్తున్నట్లు జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29న సాయంత్రం 5గంటల వరకు బక్ చేసుకున్న వారికి అంతరాలయ అర్చన చేసిన కళ్యాణ తలంబ్రాలు కొరకు రూ. 450/- మరియు ముత్యాల తలంబ్రాల కొరకు రూ. 150/- చెల్లించిన వారికి పది గ్రాముల కళ్యాణ తలంబ్రాలు రెండు ముత్యాలు, కలకంద ప్రసాదం, అక్షితలు, పసుపు, కుంకుమ అందిస్తామన్నారు. ఆసక్తిగల భక్తులు సమీపంలోని తపాల కార్యాలయం మరియు పోస్ట్ మ్యాన్‌కు నగదు అందించవచ్చాన్నారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి స్పందన

మర్రిగూడ, మార్చి 17 (మనం న్యూస్): మండలంలో గురువారం కురిసిన వడగండ్ల వానకు మండలోని వివిధ గ్రామాలలో వరి చేన్లు, పండ్ల తోటలు, కూరగాయలు, తోటలలో చాల పంట నష్టం జరిగింది. అట్టి నష్ట పోయిన పంట చేలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి స్పందన మండల పరిధిలోని ఎరగండ్లపల్లి, అజిలాపురం, వెంకెపల్లి గ్రామాలోని రైతుల పొలాల వద్దకు వెళ్ళి నష్టపోయిన పంటలను పరిశీలించొాది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం మొత్తం మీద 173ఎకరాలలో వరి పంట, 85ఎకరాలలో పండ్ల తోటలు, కూరగాయలకు నష్టం వాటిల్లడం జరిగిందని. నష్టపోయిన పంటల వివరాలను పై అధికారులకి పంపించడం జరుగుతూాదని తెలిపారు.

వేగవంతమైన సాగర్ ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ

నాగార్జునసాగర్, మార్చి 17 (మనం న్యూస్) : రిజిస్ట్రేషన్ సమయంలో దరఖాస్తులపై అక్కడికక్కడే సంతకాలు రిజిస్ట్రేషన్ చేసి పంపుతున్నారు. గురువారం 16వ తేదీ నాడు కూడా దాదాపు 60 పట్టాలను రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు ఎమ్మార్వో తెలిపారు. 58 59 జీవో ప్రకారం 1468 దరఖాస్తులు వచ్చేయని వాటిలో ప్రాథమిక దశలో 631 ప్రభుత్వ గృహాలను విక్రయానికి గుర్తించి, 576 మంది నివాసిత లబ్ధిదారులకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. ఈరోజు వరకు 533 మంది నివాసిత గృహాలకు చెందిన వారు మూడు వాయిదాలను చెల్లించినట్లు తహసిల్దార్ తెలిపారు. మిగతావారు చెల్లించడానికి ఏటువంటి కటాఫ్ డేట్ పెట్టలేదని అన్నారు. త్వరగా చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. వెయ్యి గజాలకు పైన ఉన్న గృహాలకు ప్రభుత్వం ప్రత్యేకంగా అనుమతి మంజూరు చేయాలని ఆయన వివరించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని వివరించారు. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఈ పట్టాల రిజిస్ట్రేషన్ పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. గురువారం కూడా 60 వరకు రిజిస్ట్రేషన్ పూర్తవుతాయని తెలిపారు.

దరఖాస్తు గడువు పొడగింపు

జాజిరెడ్డిగూడెం, మార్చి17(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల, ఉమ్మడి గురుకులాలకు సంబందించిన 5వ తరగతి 2023-2024 ప్రవేశ పరీక్ష దరఖాస్తు మార్చి20వరకు పొడగించినట్లు స్థానిక సంక్షేమశాఖ ప్రిన్సిపల్ కె. శమంతకుమారి శుక్రవారం పేర్కొన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం గడువు పొడగించిందని విద్యార్థులందరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏప్రిల్ 23న ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. నాలుగో తరగతి చదువుతున్న విద్యార్ధులు మాత్రమే ధరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు.

పుసులూరి రామయ్య కు విప్లవ జోహార్లు సిపిఎంఎల్ ప్రజాపంద జిల్లా కార్యదర్శి గోకునపల్లి వెంకటేశ్వర్లు

తిరుమలాయపాలెం, మార్చి 17 మనం న్యూస్): సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా తెట్టెలపాడు గ్రామ సీనియర్ నాయకులు పుసులూరి రామయ్య పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని,ఆయన సేవలను మరువలేమని ఆయన ఆశయాలైన సమసమాజం స్థాపన కోసం ప్రజలు కృషి చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి గోకనే పల్లి వెంకటేశ్వరావు కోరారు. శుక్రవారం రాత్రి పుసులూరి రామయ్య అనారోగ్యంతో అమరజీవి అయినారని, ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, ఎర్రజెండాను కప్పి, పూలదండలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గోకినపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పుసులూరి రామయ్య గ్రామ ఉపసర్పంచ్ గాపని చేశారన్నారు. రైతాంగ పోరాటాలలో, గ్రామాభివృద్ధిలో తన వంతు పాత్రను నిర్వహించారని అన్నారు. విద్యావంతుడుగా అనేక విషయాలను తెలుసుకుని ప్రజలకు జ్ఞానాన్ని అందించేవారని అన్నారు. కుటుంబ సభ్యులకు బంధువులకు స్నేహితులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఆర్ శివలింగం, డివిజన్ కార్యదర్శి సివైపుల్లయ్య, మండల కార్యదర్శి కమ్మ కోమటి నాగేశ్వరరావు, పుసులూరి పుల్లయ్య,మండల నాయకులు ఎడ్లపల్లి నవీన్,తుపాకుల నాగేశ్వరరావు, పుసులూరి గిరి, గొడుగు విజయ్ ,బిళ్ళ గిరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.